క్లుప్తంగా

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ముస్లింలతో ఎమ్మెల్యే వాసుబాబు, సుబ్బరాజు

గణపవరం: మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పర్వదినమని అన్నిమతాలు సామరస్యంగా మెలగాలని, ప్రతి ఒక్కరూ ఇతర మతాలను గౌరవించాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. మంగళవారం రాత్రి గణపవరం పెద్ద మసీదులో ముస్లింలు ఏర్పాటుచేసిన ఇప్తార్‌విందులో ఆయన పాల్గొన్నారు. టీటీడీ సభ్యుడు గాదిరాజు సుబ్బరాజు, ఎంపీపీ అర్ధవరం రాము, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దండు రాము, మసీదు గురువులు అర్మన్‌రాజా, చిన్న గురువు ఫారూఖ్, మసీదు అధ్యక్షుడు షేక్ ఖాదర్‌ఖాన్, ఎంపీటీసీ సభ్యుడు మహ్మద్‌జానీ, ఏఎంసీ వైస్ చైర్మన్ గాదిరాజు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం వాసుబాబు తదితరులు ఇప్తార్ విందులో పాల్గొన్నారు.

డాక్టర్ దుట్టాను కలిసిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు



రామచంద్రరావుతో కొఠారు, కారుమూరి

పెదపాడు/హనుమాన్ జంక్షన్ రూరల్: రానున్న ఎన్నికల్లో సహాయ సహకారాలు అందించాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు డాక్టర్ దుట్టా రామచంద్రరావును కోరారు. సోమవారం రాత్రి హనుమాన్ జంక్షన్‌లోని డాక్టర్ దుట్టా రామచంద్రరావు నివాసానికి వెళ్లి ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరు జిల్లాలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ముచ్చటించారు. దెందులూరు నియోజకవర్గంలోనూ, ఏలూరు పార్లమెంట్‌లో పరిస్థితులపై ఆరా తీశారు. ఎన్నికల్లో తనవంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వితరణ



పోషకాహారం అందిస్తున్న దాత, నిర్వాహకులు

భీమడోలు: గుండుగొలను గ్రామంలో శ్రీవిఘ్నేశ్వర దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం 60 మంది దివ్యాంగులకు సాయం అందించారు. గ్రామానికి చెందిన రిటైర్డ్ వగ్వాల హరిమాధవరావు, సూర్యకుమారి దంపతులు ఆర్థిక సాయంతో బియ్యం, పండ్లు, పోషకాహారం, బిర్యానీ ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. శ్రీవిద్యాలయ టీచర్ సేవా సమితికి రూ.10 వేల విరాళం అందించారు. దాతల వితరణను పలువురు అభినందించారు. అనంతరం దాతలు, ఏలూరుకు చెందిన బియ్యం వ్యాపారి మద్ది మల్లికార్జునరావులను నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పేరిచర్ల శ్యామలరాజు, గేదెల శ్రీనివాసరావు, అరసంకల సోములు, రావి గంగరాజు సేవా సమితి సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి సన్నిధిలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పెదపాడు: అప్పనవీడులో అభయాంజనేయస్వామి సన్నిధిలో మంగళవారం ఉగాదిని పురస్కరించుకుని 200 మందికి అన్నదానం చేశారు. దీనికి హైదరాబాద్‌కు చెందిన బొరుసు వెదుళ్ల మెహర్‌కుమార్ లక్ష్మీ రామ లీలా శిరీషా దంపతులు ఆర్థిక సాయం అందించారు. ఏర్పాట్లను ఈఓ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు ఈపీడీసీఎల్ సౌత్ సెక్షన్ పరిధిలోని చెట్ల కొమ్మల తొలగింపు, వార్షిక మరమ్మతుల నిమిత్తం బుధవారం ఉదయం 6 నుంచి 10 గంటల వరకు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ జేపీబీ నటరాజన్ ఒక ప్రకటనలో తెలిపారు. పడమర వీధి, దొంగల మండపం, బ్రహ్మంగారి గుడి, చిరంజీవి బస్ స్టాప్, ఆముదాల అప్పల స్వామి కాలనీ, జలాపరమేశ్వర కాలనీ, దక్షిణపు వీధి, వెంకన్న చెరువు ప్రాంతం, తూర్పువీధి, కొత్తగూడెం ప్రాంతం, ఫిల్‌హౌస్ పేట, వీవర్స్ కాలనీ, చాటపర్రు రోడ్డు, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

పేదల ఇళ్లకు ఉచిత వెలుగులు

- జగనన్న కాలనీల్లో 8000 కనెక్షన్ల ఏర్పాటు
- ఒక్కో లబ్ధిదారుడికి రూ.5 వేలు ఆదా



ఏలూరు రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేసింది. వారు నివసించే ప్రాంతాల అభివృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇచ్చింది. జగనన్నకాలనీల్లో రోడ్లు, తాగునీరు, వీధిలైట్లు ఏర్పాటుతోపాటు పేదలు నిర్మించుకున్న ఎనిమిది వేల ఇళ్లకు రూ.4 కోట్లు వెచ్చించి ఉచిత విద్యుత్ కనెక్షన్లను అందించింది. ఫలితంగా ఒక్కో లబ్ధిదారుడు రూ.5 వేలు చొప్పున లబ్ధి పొందారు. ఇలా ఏలూరు నియోజకవర్గంలో స్థలాలు పొందిన 39 వేల మంది ఇళ్లు పూర్తిచేసుకుంటే, సుమారు రూ.19.50 కోట్లు లబ్ధి చేకూరనుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ అధికారులు ఇంటి నిర్మాణం పూర్తి కాగానే నేరుగా లబ్ధిదారుడి వద్దకు వెళ్లి ఆధార్, ఇంటి స్థల పట్టా జిరాక్స్ తీసుకుని, మీటర్ మంజూరు కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేసుంది. 24 గంటల్లో లబ్ధిదారుడి ఇంటికి కనెక్షన్ ఇస్తున్నారు. దీనికి లబ్ధిదారుడు ఒక్కపైసా కూడా చెల్లించాల్సిన పని లేదు. ఏలూరు నియోజకవర్గంలోని లక్ష్మీపురం, పోణంగి, కొమడవోలుతో పాటు ఏలూరు రూరల్ గ్రామాలైన శ్రీపర్రు, మాదేపల్లి, చాటపర్రు, మల్కాపురం, జాలిపూడి, పైడిచింతపాడు జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మించుకున్న పేదలందరికీ ఉచిత విద్యుత్ కనెక్షన్ అందించారు. సర్వీస్ వైర్, మీటర్, బోర్డు, ఎంసీపీ, ఎర్త్‌వైర్ బిగించారు. దీంతో ఒక్కో ఇంటికీ సుమారు రూ.5 వేల లబ్ధి చేకూరింది.



జాలిపూడి జగనన్న కాలనీ (ఫైల్)

సొంతింటి కల సాకారమైంది



జగనన్నకాలనీలో నా ఇంటికి అధికారులు ఉచితంగా కరెంట్ ఇచ్చారు. ఇల్లు పూర్తి కాగానే సిబ్బంది వచ్చి మీటర్ బిగించారు. ఒక్క పైసా కూడా తీసుకోలేదు. నాతో పాటు మా కాలనీలో ఇళ్లు కట్టుకున్న వారందరికీ ఉచితంగా మీటర్లు వచ్చాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నా సొంతింటి కల సాకారం చేశారు. స్థలం ఇచ్చారు. రుణం మంజూరు చేశారు. కుళాయి, వీధిలైట్లు, రోడ్లు వేశారు. సంతోషం ఉంది.

– ఎం నాగేశ్వరమ్మ, శనివారపుపేట

నమ్మలేకపోతున్నాం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వేలాది మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం మరచిపోలేని విషయం. పేదలు సంబరాలు చేసుకున్నారు. వందలాది మంది లబ్ధిదారులు ఇళ్లు కట్టుకున్నారు. నాకు తెలిసి రాష్ట్రంలో ఇల్లు లేని పేద వాడు ఉండడు. గతంలో ఇల్లు కావాలంటే ఏళ్ల తరబడి ఎదురుచూశాం. గత పాలకులు ఏళ్ల తరబడి చేయలేని పని. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో చేసి చూపించారు.

– తంగెళ్ల రాము, కార్పొరేటర్, 15వ డివిజన్





జగనన్న కాలనీలో పేదల ఇళ్లకు మీటర్ బిగిస్తున్న సిబ్బంది

సబ్‌స్టేషన్ ఏర్పాటు

కాలనీల్లో విద్యుత్ సమస్య తలెత్తకుండా ప్రభుత్వం కొమడవోలు, పోణంగి, లక్ష్మీపురం, గుడివాకలంక గ్రామాల్లో రూ.4.50 కోట్లు చొప్పున ఖర్చు చేసి మూడు సబ్‌స్టేషన్లు, పదుల సంఖ్యలో ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసింది. వందలాది విద్యుత్ స్తంభాలు పాతించింది. కాలనీలన్నింటికీ సుమారు 120 కిలో మీటర్ల మేర విద్యుత్ లైన్ ఏర్పాటుచేయించింది.

ముస్లింలంతా ఐక్యంగా ఉండాలి



విందులో పాల్గొన్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదపాడు: ప్రజలను అల్లా ఎల్లప్పుడూ దీవించి కాపాడుతూ ఉండాలని దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ మీరా, షేక్ బాజీ సారథ్యంలో తొలుత ప్రత్యేకంగా నమాజ్ చేశారు. ఇమామ్‌లు అబ్బయ్యచౌదరిని, ఏలూరు పార్లమెంట్ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ముస్లింలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్లు అందించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, మండల కన్వీనర్, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, వైస్ ఎంపీపీ అప్పన పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు బుద్దే రామసీత, స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ పాల్గొన్నారు

చల్లాలమ్మ ఉత్సవాలు ప్రారంభం

ఉంగుటూరు: ఉంగుటూరు ప్రజల ఇలవేల్పు గ్రామదేవత చల్లాలమ్మవారి ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. చల్లాలమ్మ తల్లిని చలవబట్లపై ఊరేగింపుగా పుట్టిల్లయిన తల్లాప్రగడ భీమేశ్వరరావు ఇంటికి తీసుకెళ్లారు. భీమేశ్వరరావు కుటుంబ సభ్యులు అమ్మవారికి పూజలు చేశారు. ఆలయ ఈఓ కలగర శ్రీనివాసరావు, దోసనపూడి లక్ష్మీనారాయణ పత్తిపాడు దుర్గం తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా పంచాంగ శ్రవణాలు

పెదవేగి: శ్రీ క్రోధి నామ సంవత్సరం, చైత్రశుద్ధ పౌర్ణిమ, తెలుగువారి నూతన సంవత్సరాది(ఉగాది)ని పురస్కరించుకుని పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీ రాట్నాలమ్మ అమ్మవారి సన్నిదిలో మంగవారం ఉదయం పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహించారు. రాట్నాలకుంట, రాయన్నపాలెం, కొండలరావుపాలెం, గ్రామాలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల సమక్షంలో ఆలయ అర్చకుడు పావులూరి వీరవెంకట రామసత్యనారాయణశర్మ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో రాశిఫలాలు వినిపించారు. తొలుత ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏపీ ఆయిల్ ఫెడ్ మాజీ రైతు కమిటీ చైర్మన్ కొఠారు. రామచంద్రరావు, రాణి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ గరికిముక్కు సర్వేశ్వరరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సతీష్‌కుమార్, పలువురు భక్తులు పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాట్నాలమ్మవారి సన్నిధిలో పంచాగాన్ని విడుదల చేసి, అమ్మవారిని దరించుకున్న భక్తులందరికి ఉచితంగా అందించారు. మండలంలోని అన్ని దేవాలయాల్లో ఉగాది ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఏప్రిల్ 23 నుంచి ప్రారంభం కానున్న తిరునాళ్లకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కొఠారు రామచంద్రరావు దంపతులు ఆవిష్కరించారు. అనంతరం తిరునాళ్ల పందిరి రాటను పాతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ పెనుమాల విజయ్‌బాబు, రాట్నాలకుంట సర్పంచ్ జెట్టి వెంకటేశ్వరమ్మ, రాయన్నపాలెం సర్పంచ్ పర్వతనేని రమాదేవి, కొండలరావుపాలెం ఎంపీటీసీ సభ్యులు దేవళ్లరాజు రాధిక రాజశేఖర్, మట్టా రాగిణి, పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు చేసిన కొఠారు దంపతులు

శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదికి స్వాగతం పలుకుతూ రాట్నాలకుంట, శ్రీ రాట్నాలమ్మ తల్లిని, శ్రీ షిరిడి సాయి మందిరంలో సాయిబాబా వారిని దర్శించుకున్న ఏపీ ఆయిల్ ఫెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొఠారు రామచంద్రరావు రాణి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

భీమడోలు: క్రోధి నామ సంవత్సవాదిని పురస్కరించుకుని మంగళవారం గ్రామాల్లో పంచాంగ శ్రవణాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయాల్లో స్వామి వార్లను భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. భీమడోలు, గుండుగొలను, పూళ్ల తదితర గ్రామాల్లోని శ్రీవేంకటేశ్వరరావు, శివాలయాలు, కనకదుర్గాదేవి, సాయిబాబా ఆలయాలు భక్తులతో కళకళలాడాయి. గుండుగొలనులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ట్రస్టీ వగ్వాల మీనాకుమారి అచ్యుతరామారావు ఆధ్వర్యంలో ఆచార్యులు మంగపతి, రవి తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారిని సుందరంగా ముస్తాబు చేసి గరుడ వాహనంలో ఊరేగించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో ప్రసాద శాస్త్రిచే పంచాంగం శ్రవణం చేశారు. ప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో పెద్దలు నీలంశెట్టి రాంబాబు, వగ్వాల హేమ సుబ్బారావు పాల్గొన్నారు.



రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, కొఠారు దంపతులు



పందిరి రాటకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, ఇతర నాయకులు



గుండుగొలనులో గరుడ వాహనంపై ఊరేగుతున్న వేంకటేశ్వరస్వామి



రాట్నాలమ్మ సన్నిధిలో పంచాంగ శ్రవణం చేస్తున్న దృశ్యం



గుండుగొలనులో పంచాంగ శ్రవణం చేస్తున్న ప్రసాదశాస్త్రి

ప్రతి ఇంటా సిరులు పండాలి

భీమడోలు: క్రోధి నామ సంవత్సరం ప్రతి ఇంటా సిరులు పండాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. పూళ్ల శివారు సదాశివపురం శ్రీకనకదుర్గాదేవి ఆలయంలో క్రోధి నామ ఉగాదిని పురస్కరించుకుని మంగళవారం పంచాంగ శ్రవణం చేశారు. వాసుబాబు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులంతా పాడి పంటలతో తూలతూగాలని వాసుబాబు ఆకాంక్షించారు. తెలుగు వారందరికీ ఆనందం, ఆరోగ్యాన్ని, అభివృద్ధిని అందించాలన్నారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండేలా జగనన్న ప్రభుత్వం ఐదేళ్లుగా సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిందని చెప్పారు. చిలుకూరి బుజ్జులు దంపతులు పీఠాలపై ఆశీనులయ్యారు. అనంతరం ఉగాది పచ్చడిని అందరికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి రాజీలు, పార్టీ మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, ఎంపీటీసీ గొండు కృష్ణ చైతన్య, ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకట కృష్ణారావు, నాయకులు కేతినీడి విశ్వేశ్వరరావు, దాసం మంగయ్య, బొల్లారపు పవన్ రాజ్‌కుమార్, పులఖండం మధు, పుప్పాల రామ్మోనరావు, వంకా రాంబాబు, తోట రాంబాబు, చిలుకూరి బుజ్జి యడ్లపల్లి ఏసుబాబు, పచ్చా బాబి, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటా శుభాలు కలగాలి





పంచాంగ శ్రవణంలో ప్రజలను ఆశీర్వదిస్తున్న శ్రవణ కర్త శ్రీరాధా మనోహర్‌దాస్, ఎమ్మెల్యే వాసుబాబులు, కలశాలతో 216 మంది ముత్తయిదువల ఊరేగింపు

ఎమ్మెల్యే వాసుబాబు

నిడమర్రు: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం రాత్రి బువ్వనపల్లి ఉమా మార్కేండేశ్వరస్వామి ఆలయంలో శ్రీ రాధా మనోహర్‌దాస్ ఆధ్వర్యంలో శ్రీక్రోధినామ సంవత్సరం పంచాంగ శ్రవణం, ఆధ్మాతిక ప్రవచన చేశారు. ఈ సందర్భంగా శ్రవణ కర్త రాధా మనోహర్‌దాస్ మాట్లాడుతూ తిథి, వారం, నక్షత్రం, యోగం, కరణములనే ఐదు అంగాలు కలిగిన కాలజ్ఞానాన్నే పంచాంగం అంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నూతన సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండి పాడి పంటలతో ప్రతి ఇల్లూ శుభాలను కలగించి తెలుగు ప్రజలందకీ ఆనందాన్ని, ఆరోగ్యాన్ని అందించాలని కోరుకుంటూ, ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లుమోలు అంతిర్వేది, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రామదండు ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

దెందులూరు: ఉగాది సందర్భంగా దెందులూరు రామదండు ఆధ్వర్యంలో మంగళవారం రామదండు నాయకులు సుగ్గిశెట్టి సూకరాజు ఆధ్వర్యంలో శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది వైభవంగా నిర్వహించారు. 216 మంది ముత్తయిదువలు, 216 కలశాలు, ఏకరూప వస్త్రాలతో, భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. విష్ణు ఆలయం నుంచి గౌడవీధిలో ఉన్న గంగానమ్మ గుడి వరకూ అంగరంగవైభవంగా మేళతాళాలతో దీపాలకాంతుల నడుమ జరిగింది. గంగానమ్మకు జలాభిషేకం చేశారు. గ్రామంలోని 9 మంది గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవార్లకు నైవేద్యాలను సమర్పించారు.

పెదపాడులో మజ్జిగ వితరణ

పెదపాడు: వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని నర్రా పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక బ్లళ్లరేవుతూము సెంటర్‌లో సోమవారం ఆటో స్టాండ్ వద్ద మజ్జిగ వితరణ చేశారు. నర్రా పౌండేషన్ చైర్మన్ నర్రా సుబ్రహ్మణ్యం (బుజ్జి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్‌యూనియన్ సభ్యులు పాల్గొని మజ్జిగ వితరణ చేశారు. కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు డి.థామస్, గారపాటినాని, కట్నేని భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీవసంత నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

గణపవరం: గణపవరం మండలం సరిపల్లె సఖ్యాభివర్ధక నిలయంలోని టీటీడీ కల్యాణ మండపంలో 104వ శ్రీవసంత నవరాత్రి మహోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు ఈనెల 17న శ్రీరామనవమి పర్వదినం వర కు కొనసాగుతాయి. సరిపల్లె గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో గత 104 సంవత్సరాల నుంచి ఏటా ఉగాది రోజున వసంత నవరాత్రి మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం శ్రీసీతా, రామ, లక్ష్మణ, ఆంజనేయస్వాముల బంగారు విగ్రహాలను రామాలయం నుంచి ఊరేగింపుగా తీసుకువచ్చి కల్యాణవేదికపై పూజలు చేశారు. తొలిరోజు ఆరు గురు దంపతులు పీటలపై కూర్చుని పూజలు నిర్వహించారు. వీరికి బ్రాహ్మణ సేవాసంఘం పూజా సామగ్రి ఉచితంగా అందజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సాగిరాజు సుబ్బరాజు, హోమియో వైద్యుడు శర్మ ఆర్థిక సాయం అందించారని బ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులుతెలిపారు. 15వతేదీ సోమవారం శ్రీరామపట్టాభిషేకం, 16న సీతమ్మవారి జన్మదినోత్సవం, 17న శ్రీరామచంద్రుని జన్మదినం, సీతారామచంద్ర కల్యాణంతో కార్యక్రమాలు ముగుస్తాయని సంఘసభ్యులు క్రొవ్వి డి సూర్యనారాయణ, కాళ్లకూరి సత్యనారాయణమూర్తి, కె.సుబ్బరాజు, కె.విశారద పేర్కొన్నారు.



సీతారామలక్ష్మణుల బంగారు విగ్రహాలను ఊరేగిస్తున్న భక్తులు

కూటమి వస్తే పేదలకు కష్టాలే



గణపవరంలో ఇంటింటా ప్రచారం చేస్తున్న చినబాబు, పార్టీ నాయకులు



నిడమర్రు : ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలని కోరుతున్న కన్నబాబు

గణపవరం: అబద్ధాల టీడీపీ కూటమి అధికారంలోకి వస్తే పేదలకు అన్నీ కష్టాలేనని వైఎస్సార్ సీపీ గణపవరం మండల బాధ్యుడు, ఎమ్మెల్యే వాసుబాబు సోదరుడు పుప్పాల చినబాబు అన్నారు. వైఎస్సార్ సీపీ గెలుపు కోరుతూ మంగళవారం గణపవరం పట్టణంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ చూడని సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని, మరోసారి జగన్‌ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. నిజాయితీ పరుడైన ఎమ్మెల్యే వాసుబాబును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. పార్టీ మండల కన్వీనర్ దండు రాము, పట్టణ కన్వీనర్ రొంగల శ్రీను, సర్పంచ్ మూర అలంకారం, ఎంపీటీసీ సభ్యులు, వైస్ ఎంపీపీ సలాది రత్నకుమారి, సొసైటీ అధ్యక్షుడు కొనిశెట్టి రమేష్, పార్టీ నాయకులు కాకర్ల శ్రీను, తెనాలి సునీల్, నన్నేటి మోహన్, అడపా త్రినాథ్, శెట్టి రాజా, మూర భాస్కరరావు, షాజహాన్ పాల్గొన్నారు.

గుణపర్రులో వైఎస్సార్ సీపీ శ్రేణుల ప్రచారం

నిడమర్రు: వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్న సంక్షేమానికి మద్దతు తెలపాలంటూ ఎమ్మెల్యే సోదరుడు, మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు కోరారు. మంగళవారం గుణపర్రులో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. టీటీడీ బోర్డు సభ్యులు గాదిరాజు వెంకట సుబ్బరాజు, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ నౌడు అచ్యుతరామారావు, సర్పంచ్ కూనపురాజు బుజ్జి, పార్టీ అధ్యక్షుడు గాది నాగేశ్వరరావు, ఎంపీటీసీ ముదునూరి త్రివేణి, గ్రామ బాధ్యుడు నిమ్మల బాబూరావు, సర్పంచ్‌లు పుప్పాల మెహర్‌కుమార్, బంగారమ్మ త్రిమూర్తిరాజు, మాజీ సర్పంచ్ రాయుడు రాంబాబు, పట్టపు ప్రసాదు, చోడగిరి హరికృష్ణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



గాలాయగూడెం ప్రభుత్వ అభివృద్ధిని వివరిస్తున్న దృశ్యం

దెందులూరు: టీడీ పీ ప్రభుత్వం హయాం, సీఎం వైఎస్ జగన్ నేతృత్వంలో ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలు బేరీజు వేసుకుని తమ విలువైన ఓటును వినియోగించుకోవాలని జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలానవకాంతం గంగరాజు, పార్టీ మండల అధ్యక్షులు కామిరెడ్డి నాని కోరారు. మంగళవారం సీతంపేట గ్రామంలో మేమంతా సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎంవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అమలు చేసిన అభివృద్ధిని వివరించారు. రెండు ఓట్లను ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి విజయం చేకూర్చాలన్నారు. సర్పంచ్ పరసా లక్ష్మీసుజాత కనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), రాజు, రాజేష్, ఎంపీటీసీ సభ్యులుపులవర్తి వరమణి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాగులదేవునిపాడులో

గాలయగూడెం శివారు నాగులదేవునిపాడులో మంగళవారం వైఎస్సార్ సీపీ నాయకులు మేమంతా సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాల పథకాలతో పాటు అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు మేలు కోరి అభివృద్ధి చేశారు కాబట్టే ఇంటింటికి వచ్చి ధైర్యంగా ఓటు అడుగుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంబటి లక్ష్మణరావు, సొసైటీ చైర్మన్ తోట అచ్చియ్య, ఎంపీటీసీ సొంగా ప్రమీలారాణి వెంకటేశ్వరరావు, ముసునూరి వెంకటేశ్వరరావు, బోయపాటి గణేష్, పెద్దిశెట్టి బసవయ్య, వార్డు మెంబర్లు, రాజేష్, శ్రీధర్, తోట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.